జనరల్ మజ్దూర్లుగా 2,349 మంది బదిలీ వర్కర్ల క్రమబద్ధీకరణ

సింగరేణి సీఎండీ ఆదేశాల మేరకు ఏరియాల్లో ఉత్తర్వులు జారీ

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 21: సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 2,349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ యాజమాన్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ సీఎండీ బలరాం ఆదేశాల మేరకు అన్ని ఏరియాలకు ఉత్తర్వుల పత్రాలను విడుదల చేశారు. సంస్థలో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూగర్భ గనుల్లో 190రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేశారు. 2024 సెప్టెంబర్ 1 నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కారుణ్య నియామక ప్రక్రియ ద్వారా సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారసులను ముందుగా బదిలీ వర్కర్లుగా గుర్తిస్తూ సంస్థ వ్యాప్తంగా ఉన్న భూగర్భంలో పనిచేయడానికి యాజమాన్యం పోస్టింగ్‌లు ఇస్తుంటుంది. ఈ విధంగా గనులకు కేటాయించిన బదిలీ వర్కర్లు ఏడాదిలో కనీసం 190 మస్టర్లు పూర్తి చేస్తే వారిని జనరల్ మజ్దూర్లుగా యాజమాన్యం గుర్తిస్తుంది. అదే విధంగా ఉపరితల గనులు, విభాగాల్లో 240 మస్టర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. శ్రీరాంపూర్ ఏరియాలో అత్యధికంగా 662 మంది, రామగుండం-1లో 552 మంది, భూపాలపల్లిలో 467 మంది, మందమర్రిలో 310 మంది, అడ్రియాలాలో 218 మంది, ఆర్జీ-3లో 50 మంది, కార్పొరేట్‌లో 25 మంది, మణుగూరులో 19 మంది, కొత్తగూడెంలో 12 మంది, ఇల్లెందులో 16 మంది, బెల్లంపల్లిలో 9 మంది జనరల్ మజ్దూర్లు రెగ్యులరైజ్ అయ్యారు.

పోలీస్ అమర వీరులకు నివాళి

అశ్వారావుపేట టౌన్: కొవ్వొత్తులతో ప్రదర్శన

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 21: పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, పోలీస్ సిబ్బంది కలిసి సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ విధుల నిర్వహణలో అసువులుబాసిన పోలీసుల త్యాగాలు మరువలేనివని అన్నారు. పోలీసులకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములేనని చెప్పారు. దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు యయాతిరాజు, శివరామకృష్ణ పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లిలో..

లక్ష్మీదేవిపల్లి: నివాళులర్పిస్తున్న బెటాలియన్ అధికారులు, సిబ్బంది

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 21: మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరిగింది. అమరవీరుల స్థూపం వద్ద అధికారులు, సిబ్బంది నివాళులర్పించారు. అదనపు కమాండెంట్ అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రషీద్, ఆర్ఐలు రామ సత్యనారాయణ, రాంబ్రహ్మం, జీవీ రామారావు, శ్యాంప్రసాద్, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

పోస్టాఫీసులో ఖాతాదారుల నిధులు గోల్‌మాల్

అశ్వాపురం, అక్టోబర్ 21: నెల్లిపాక పోస్టాఫీసులో ఖాతాదారుల నిధులు గోల్‌మాలైన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. నెలనెలా ఖాతాదారులు పోస్టాఫీసులో చెల్లించే నగదును ఖాతాదారుల పుస్తకంలో నమోదు చేసి ఆ డబ్బులను సబ్ ఆఫీస్‌లో జమచేయకుండా నెల్లిపాక పోస్ట్‌మాస్టర్ జె వెంకట్‌చారి మళ్లించినట్లుగా స్థానికులు ఆరోపించారు. ఈ విషయమై నెల్లిపాక పీఏసీఎస్ డైరెక్టర్ మండ్రు రామకృష్ణ, మాజీ సర్పంచ్ గొర్రెముచ్చు వెంకటరమణలు అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోస్టల్ ఇన్స్పెక్టర్ రామ్మూర్తి, మెయిల్ ఓవర్సీస్ సుధీర్, సత్యనారాయణ సోమవారం విచారణ చేపట్టారు. సోమవారం సాయంత్రానికి 300 ఖాతాలు పరిశీలించిన అధికారులు సుమారు రూ.20లక్షలపైగా నిధులు మళ్లించినట్లుగా అంచనాకు వచ్చారు. మంగళవారం మరికొందరి ఖాతాలను పరిశీలించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఈ విషయమై ఖాతాదారులకు నష్టం జరగకుండా వారు కట్టిన నిధులు రికవరీ చేయాలని మాజీ సర్పంచ్ విచారణ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
APGVB రీజనల్ ఆఫీస్, భద్రాద్రి కొత్తగూడెం

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ తెలుపబడిన మా శాఖల యందు ఖాతాదారులు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి రుణములు పొందియున్నారు. అట్టి రుణం మొత్తం సకాలంలో చెల్లించవలసినదిగా నోటీసులు పంపియున్నాము. గడువులోగా రుణం చెల్లించని కారణంగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములను "ఎక్కడ ఎలాగ ఉన్నవి అలాగే" అనే ప్రాతిపదికపై ఈ క్రింద తెలియజేసిన శాఖ **సుజాతనగర్** బ్రాంచి నందు వేలం **0.29.10.2024న సా॥4.00** గం॥లకు నిర్వహించబడును.

క్ర సం.	బంగారం రుణ ఖాతా నెం.	రుణ గ్రహీత పేరు & చిరునామా	బంగారం గ్రాములలో	శాఖ పేరు & Code
1	73206777628	గారిడి దుర్గారావు, S/o. వీరభద్రం, ఇ.నెం.2-6, కత్రివారిగూడెం గ్రామం, జూలూరుపాడ్ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.507120	15.4	సుజాతనగర్ -4158

వేలం నియమ నిబంధనలు : (1) వేలం APGVB పైన తెలిపిన క్లస్టర్ బ్రాంచీల యందు జరుపబడును. (2). వేలంలో పాల్గొనదలచినవారు రూ. 10,000/- సెక్యూరిటీ డిపాజిట్ చేయవలెను. (3). విజయవంతమైన పోటీదారుడు డబ్బు మొత్తం వెంటనే చెల్లించి ఆభరణములు తీసుకొనవలెను. (4). ఆభరణములు వేలం సమయంలో మాత్రమే తనిఖీ చేసుకోవలెను. (5). సరియైన విలువ రానిచో లేదా ఏ కారణము లేకుండా వేలం రద్దు చేయుటకు బ్రాంచి మేనేజర్‌కు అధికారం కలదు. మిగతా వివరాలకు ఆయా శాఖల బ్రాంచి మేనేజర్లను సంప్రదించగలరు.

తేది : 09.10.2024 సం/- రీజనల్ మేనేజర్, APGVB, భద్రాచలం రీజియన్

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.

NT-338783

INDUSIND BANK LTD.
LIGHT COMMERCIAL VECHILE
1). TS28TA8400 M &M BOLERO CAMPER NEW ZX BS6 -2022
Cell:9963659398
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గిరిజన విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలి

ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం: గిరిజనుల నుంచి వినతులు స్వీకరిస్తున్న పీవో, మణుగూరు టౌన్: మాట్లాడుతున్న సొసైటీ సభ్యులు

భద్రాచలం, అక్టోబర్ 21: గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ, వసతిగృహాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులను డివిజన్, జోనల్‌స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చేలా, రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించేలా హెచ్ఎం, వార్డెన్, పీడీ, పీఈటీలు సలహాలు, సూచనలు ఇస్తూ ప్రత్యేక శిక్షణ తర్ఫీదు అందించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏలో జరిగిన గిరిజన దర్బార్‌లో అర్జీలను ఏపీవో స్వీకరించి తన పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించి మిగిలిన వాటిని అధికారులకు పంపి పరిష్కరించేలా చూడాలన్నారు. గిరిజనదర్బార్‌లో వచ్చిన అర్జీలు ఆన్‌లైన్ చేయించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబానికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు, డీడీ మణెమ్మ, ఈఈ తానాజీ, ఏవో రాంబాబు, ఇన్‌చార్జి ఎస్ఓ భాస్కరన్, ఎస్‌డీసీ రవీంద్రనాథ్, హార్టికల్చర్ అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, పీవీటీజీ అధికారి మణిధర్, డీఎస్ఓ ప్రభాకర్‌రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాసరావు, హెచ్ఈవో లింగానాయక్, జీసీసీ మేనేజర్ జయరాజు, ఏవో నరేందర్, ఎన్టీఆర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, అక్టోబర్ 21: భద్రాచలంలో ప్రభుత్వ గిరిజన ఎంపీహెచ్‌డబ్ల్యూ ట్రైనింగ్ స్కూల్‌లో 2024-2026 రెండేళ్ల మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్ల మహిళలకు శిక్షణ కోసం మొదటి సంవత్సర ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ పీవో బీ రాహుల్ సోమవారం తెలిపారు. ఇంటర్ ఏ గ్రూపు వారైనా 17ఏళ్ల నుంచి ఆపైన వయస్సు గల అవివాహిత, వితంతు, విడాకులు పొంది న గిరిజన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అడ్మిషన్ అప్లికేషన్ కోసం http://chfw.telangana.gov.in వెబ్ సైట్ నుంచి 16 నుంచి 25వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా డౌన్‌లోడ్ చేసుకోవడానికి డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకోవాలన్నారు. సర్టిఫికెట్లు ప్రిన్సిపాల్ గిరిజన ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) ట్రైనింగ్ స్కూల్, భద్రాచలం కార్యాలయానికి 26వ తేదీ సాయంత్రం 5గంటలోపు సమర్పించాలని కోరారు. వివరాలకు 9490370905, 9963315325, 9533966537లను సంప్రదించాలని కోరారు.

చిన్నరావిగూడెం సొసైటీ సమస్యలు పరిష్కరించాలి

మణుగూరు టౌన్, అక్టోబర్ 21 : మణుగూరు మండలం పరిధిలోని చిన్నరావిగూడెం సొసైటీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్‌కు సొసైటీ సభ్యులు సోమవారం వినతి పత్రం అందించారు. అనంతరం మణుగూరులోని డీపీ గ్రాండ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో తెల్లం కాంతమ్మ, రోషమ్మ, మంగమ్మ, వెంకట రమణ, పాల్వంచ సత్తమ్మ, తెల్లం లక్ష్మి, నరసమ్మ, శ్యామల, సమ్మక్క, కుంజా లక్ష్మి, రాధా, గౌతమి, లక్ష్మి, నాగమణి, కుంజా కాంతమ్మ, తుర్రం వెంకటమ్మ పాల్గొన్నారు.

ఎంబీఏ విద్యార్థికి ఆర్థికసాయం

భద్రాచలం, అక్టోబర్ 21: గిరిజన సంక్షేమ గురుకులంలో చదివి ఎంబీఏలో సీటు సాధించిన దుమ్ముగూడెం మండలం కొత్త మారేడుబాకకు చెందిన బుద్దుల కవితకు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ సోమవారం తన చాంబర్‌లో రూ.30వేల ప్రోత్సాహక నగదును అందజేశారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి...

ఏన్కూరు మండలం రేపల్లెవాడకు చెందిన భూక్యా శ్రీవిద్య నీట్‌లో 560 స్టేట్ ర్యాంకు సాధించి ఎస్టీ కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధించడంతో ఐటీడీఏ పీవో రాహుల్ తన చాంబర్‌లో రూ.50వేల నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజు పరామర్శ

పరామర్శిస్తున్న ఎంపీ వద్దిరాజు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 21: మండలంలోని హేమచంద్రాపురం గ్రామస్తురాలు కల్లోజి జయమ్మ ఇటీవల మృతిచెందారు. ఆమె కుమారుడైన టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాసరావును ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం రాత్రి పరామర్శించారు. జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. టీయూడబ్ల్యూజే ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణ, నాయకులు ఇస్మాయిల్, కొట్టి వెంకటేశ్వర్లు, తరాల రాంమూర్తి, దామోదర్, రోహిత్, చావల పురుషోత్తం, ఉపేందర్, మహేశ్ పాల్గొన్నారు.

ప్లాంటేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

పాల్వంచ రూరల్, అక్టోబర్ 21: మండలంలోని పాండురంగాపురం సమీపాన జరుగుతున్న లోతువాగు బండ్ ప్లాంటేషన్ పనులను కలెక్టర్ జితేష్. వి పాటిల్ సోమవారం పరిశీలించారు. లోతువాగు నీరు కిన్నెరసాని వాగులో కలుస్తున్నందున నేల మెత్తగా ఉంటుందని, భూములు కిన్నెరసాని వాగు కోతకు గురవుతున్నాయని, అక్కడ కనీసం వెదురు మొక్కలు వేసిన ఫలితం ఉండటంలేదని రైతులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమస్యలను పరిష్కరించాలని నీటిపారుదల, వ్యవసాయ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఈఈ తిరుపతి, డీఈ రాణి, ఎంపీవో నారాయణ, ఏపీఎం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలకు చీరెలు పంపిణీ

భద్రాచలం, అక్టోబర్ 21: గిరిజన గ్రామాల్లో 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక గిరిజన మహిళలు హ్యాండ్‌లూమ్ సొసైటీ ద్వారా సరఫరా చేసిన చీరలను సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలు అందజేయాలని ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం భద్రాచలం ఐకేపీ కార్యాలయంలో ప్రభుత్వం సరఫరా చేసిన చీరెల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీవో జనరల్ మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నిరుపేద గిరిజన మహిళలకు 14 మండలాల్లో ఉన్నవారిని సెల్ఫ్‌హెల్ప్ గ్రూపు మహిళల ద్వారా గుర్తించి ఐకేపీ ఏపీఎం, సీసీల ద్వారా, ప్రత్యేక అధికారుల సమక్షంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేక అధికారి రమణయ్య, ఐకేపీ ఏపీఎం జగదీష్, సీసీలు సీతారాములు, రాంబాబు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, అక్టోబర్ 14: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామి వారికి ధరింపచేశారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్య కల్యాణాన్ని జరిపారు.

అన్నదానానికి వితరణ

భద్రాచలం, అక్టోబర్ 21: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో నిత్యాన్నదానానికి ఏపీలోని గుంటూరుకు చెందిన బాష్యం లక్ష్మీప్రసన్న, రామకృష్ణ దంపతులు ఆలయ అర్చకులు, అధికారులకు రూ.లక్ష అందజేశారు. అనంతరం దంపతులకు పూజలు నిర్వహించి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

ఇల్లెందు, అక్టోబర్ 21: కోయగూడెం ఉపరితల గని భూ నిర్వాసితులకు హైకోర్టు తీర్పు అమలు చేసి నష్టపరిహారం చెల్లించాలని భద్రాచలం మాజీ ఎంపీ మిడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోయగూడెం భూ నిర్వాసితులతో కలిసి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రేపాకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంచికంటి భవన్ నుంచి కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. బాబురావు మాట్లాడుతూ మండలంలోని కోయగూడెం, లచ్చగూడెం, దంతెలతండా, కొత్తతండా, జేత్యతండా గ్రామాలకు చెందిన 105మంది గిరిజన కుటుంబాలు సాగు భూములు కోల్పోయారన్నారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారన్నారు. దీంతో 2011,2024లో హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. జిల్లా కమిటీ సభ్యులు ఈసం నర్సింహారావు, కడుదుల వీరన్న, పూన్నెం స్వామి, దొడ్డ సంపత్ కుమార్, కోటేశ్వరరావు, బోడ కృష్ణ, బానోత్ కృష్ణ, ఈసం చుక్కమ్మ, భట్టు సత్తెమ్మ, చీమల పాపయ్య పాల్గొన్నారు.

ఏరియా స్టోర్స్‌లో సహపంక్తి భోజనాలు

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 21: దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఇల్లెందు ఏరియా స్టోర్స్ ఎదుట గల దుర్గా భవాని మాత ఆలయంలో ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనాలను ఇన్‌చార్జి జీఎం కృష్ణమోహన్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గని మేనేజర్ పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, ప్రాజెక్టు ఇంజినీర్ చిన్నయ్య, వర్క్‌షాప్ డీజీఎం నాగరాజు నాయక్, ఇంజనీర్ పవన్, స్టోర్ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక వ్యాపారానికి అడ్డుకట్ట

బూర్గంపహాడ్, అక్టోబర్ 21: మండలంలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా రెవెన్యూ అధికారులు అడ్డుకట్ట వేశారు. మండలంలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న గోదావరి, కిన్నెరసాని వాగుల పరివాహక ప్రాంతాల్లో తహసీల్దార్ ముజాహిద్ ఆర్ఐలు నర్సింహారావు, ముత్తయ్యలను పంపించి జేసీబీల ద్వారా కందకాలు తీయించారు. మండలంలోని బుడ్డగూడెం, ఉప్పుసాక, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామాల్లో కందకాలను పూడ్చి మళ్లీ ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బందికి దుస్తులు

చుంచుపల్లి, అక్టోబర్ 21: స్థానిక రామాంజనేయ కాలనీ పంచాయతీలోని 15మంది పారిశుధ్య సిబ్బందికి దుస్తుల ను తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యుడు సీతారామశాస్త్రి సోమవారం పంపిణీ చేశారు. దీనికి ప్రవాసాంధ్రు లు భార్గవీరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి ఆర్థిక సాయం అందించారు.

తాటి పరామర్శ

దమ్మపేట, అక్టోబర్ 21: మండలంలోని ముష్టిబండ గ్రామస్తుడు బండారుపల్లి శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కుమారుడు బీఆర్ఎస్ యువజన నాయకుడు ప్రసాద్‌ను, ఇతర కుటుంబ సభ్యులను మాజీ ఎ మ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు సోమవారం పరామర్శించారు. శంకరయ్య చిత్రపటానికి నివాళి అర్పించారు.

షిర్డి సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ

దమ్మపేట రూరల్, అక్టోబర్ 21: మండలంలోని వడ్లగూడెం శివారు దుర్గా మల్లేశ్వర స్వామి గట్టుపై నూతనంగా నిర్మించిన మందిరంలో సోమవారం దత్తాత్రయ స్వామి సమేత షిర్డి సాయిబాబా విగ్రహాన్ని వేద పండితులు సోమవారం ప్రతిష్ఠించారు. హోమాలు, పూజాలు నిర్వహించారు.

ఎంఈవోకు సన్మానం

జూలూరుపాడు, అక్టోబర్ 21: నూతన ఎంఈవో జుంకీలాల్‌ను ఆయన కార్యాలయంలో సోమవారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సన్మానించారు. హెచ్ఎంలు సంజీవరావు, మంగవేణి, మీరాసాహెబ్, లక్ష్మీనారాయణ, సుభద్రమ్మ, పద్మజ పాల్గొన్నారు.

శాశ్వత మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలి

జూలూరుపాడు, అక్టోబర్ 21: జూలూరుపాడులో శాశ్వత మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలని సీపీఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎర్రాబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలూరుపాడులో సోమవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పాఠశాలల తనిఖీ

అశ్వారావుపేట, అక్టోబర్ 21: మండలంలోని మామిళ్ళవారిగూడెం స్కూల్ కాంప్లెక్స్‌లోని పాఠశాలలను ఎంఈవో ప్రసాదరావు సోమవారం తని ఖీ చేశారు. విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు.

పశువులకు టీకాలు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 21: మండలంలోని కన్నాయిగూడెం, కావడిగుండ్ల గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్యాధికారులు వేశారు. డాక్టర్ స్వప్న, మదార్‌భక్షి, రేఖారాణి, అశోక్, గోపాలమిత్రలు ధర్మారావు, రాము, నగేంద్ర, పుల్లారావు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పూజాసామాగ్రి పంపిణీ

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 10: అశ్వారావుపేట, ద మ్మపేట, ములకలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో నిరుపేద భక్తులకు కార్తీకమాస పూజాసామగ్రిని హిందూ ధర్మ ప రిరక్షణ సమితి సభ్యురాలు శ్రీమంతుల పార్వతి సోమవారం పంపిణీ చేశారు. ఆమెకు భక్తులు ధన్యవాదాలు తెలిపారు.

వ్యక్తి దారుణ హత్య

కొట్టి చంపిన బంధువులు.. భద్రాద్రి జిల్లాలో ఘటన.. చేతబడుల నెపంతో చంపి ఉంటారంటున్న గ్రామస్తులు

చెక్‌డ్యాం నుంచి బయటికి తీసిన భిక్షం మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

జూలూరుపాడు, అక్టోబర్ 21: ఓ వ్యక్తిని అతడి బంధువులే దారుణంగా కొట్టి చంపిన ఘటన భద్రాద్రి జిల్లాలోని జూలురుపాడు మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలంలోని రాచబండ్ల కోయగూడెం గ్రామానికి చెందిన కుంజా భిక్షం (41) అనే వ్యక్తిని సొంత అన్న కొడుకైన కుంజా ప్రవీణ్, వరుసకు మామ అయిన మల్కం గంగయ్య కలిసి ఆదివారం రాత్రి మద్యం తాగేందుకు గ్రామ సమీపంలోని చెక్‌డ్యాం వద్దకు తీసుకెళ్లారు. మద్యం తాగిన అనంతరం పథకం ప్రకారం గంగయ్య, ప్రవీణ్ కలిసి భిక్షం ముఖంపై బండరాయితో బలంగా మోది హత్య చేశారు. అతడి మృతదేహాన్ని సమీపంలోని చెక్‌డ్యాంలో పడేశారు. చెక్‌డ్యాంలో పడి ఉన్న మృతదేహాన్ని గ్రామస్తులు సోమవారం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తుల సహాయంతో మృతదేహాన్ని చెక్‌డ్యాం నుంచి బయటకు తీశారు. హత్యకు సంబంధించిన ఆధారాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, విచారణలో అసలు విషయాలు తెలుస్తాయని పోలీసులు పేర్కొన్నారు. హత్యకు పాల్పడ్డట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, చేతబడులు చేస్తాడనే అనుమానంతోనే భిక్షాన్ని అతడి బంధువులు హత్య చేసి ఉంటారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

కళ్ల ముందే వరి పంట నేలపాలు

జూలూరుపాడు మండల కేంద్రంలో కురుస్తున్న వర్షం

జూలూరుపాడు/ దుమ్ముగూడెం, అక్టోబర్ 21: పండిన పంట చేతికొచ్చిందనుకునేలోపే కురిసిన వర్షం కళ్ల ముందే ఆ పంటను నేలపాలు చేసింది. దీంతో అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నారు. భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలంలోనూ భారీ వర్షం కురిసింది. అయితే, ఈ వర్షానికి పత్తి, మిర్చి పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ముగూడెం మండలంలోనూ వందల ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లుతోందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో సోమవారం ఒక్కసారిగా గాలి దుమారంతో కూడిన భారీ వర్షం రావడంతో పంటంతా నేలకొరిగింది. వర్షం తగ్గాక అన్నదాతల పొలాల వైపు పెరుగులు పెట్టి చూసినా పంట అప్పటికే నేలమట్టమైంది. దీంతో రైతులు నెత్తీ నోరూ బాదుకున్నారు. ప్రభుత్వమే ఆదుకోవాలంటూ వేడుకుంటున్నారు. అయితే, ప్రత్యామ్నాయాల ద్వారా రైతులు తమ పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారులు సూచించారు.

'ప్రజావాణి' అర్జీలను పరిష్కరించాలి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 21: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని అధికార